ఎస్పీ ప్రజా ఫిర్యాదుల వేదికలో 50 అర్జీలు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక లో ఎస్పీ తుహిన్ సిన్హా 50 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు 19, కుటుంబ కలహాలు 2, మోసానికి సంబంధించిన 2, ఇతర విభాగాలకు చెందినవి 27 అర్జీలు వచ్చినట్లు ఎస్పి కార్యాలయ వర్గాలు తెలిపారు. ఇది ఇలా ఉండగా ఎస్పీ సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ, "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలని, చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి," అని సూచించారు. ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

15వ రోజుకు చేరుకున్న ఆమ్ ఆద్మీ రిలే దీక్షలు

రహదారులు బాగుకై ఈ దీక్షలకు దిగిన ఆమ్ ఆద్మీ....

విశాలాంధ్ర-చోడవరం: అధ్వాన్న రహదారులతో ప్రజల కష్టాలను పట్టించుకోని అధికార ప్రభుత్వం పై, రహదారులు నిర్మాణం చేపట్టే వరకు నిరసన దీక్షలు తప్పమంటూ ఉక్కు సంకల్పంతో ఆమ్ ఆద్మీ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన దీక్షలు సోమవారంతో 15వ రోజుకు చేరుకున్నాయి. ఆఫ్ జిల్లా ఇన్చార్జి హరినాథ్ బాబు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలకు దిగారు. ప్రజా సమస్యల పై పోరాటం ... భగవంతుడు కృప కు ఆరాటం రెండు ఒక్కటే అని ఆమ్ ఆద్మీ నాయకులు అన్నారు. ప్రతీ ఒక్కరు సాటి మనుషుల కష్టాలు గట్టు ఎక్కేలా మన కోసం మనం... సామాన్య ప్రజానీకం పోరాటం లో భాగస్వా మ్యం కావటం మన బాధ్యత అని తెలిపారు ఈ దీక్షలకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలియజేసింది. మాడుగుల ఇన్చార్జి పడాల కొండలరావు సంఘీభావ దీక్షలో పాల్గొన్నారు ప్రభుత్వం తక్షణమే రోడ్లను బాగు చేసి ప్రమాదాల నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రోడ్ల నిర్మాణాలు చేపట్టే వరకు తమ దీక్షలు కొనసాగుతాయని ఆప్ నాయకులు మీడియాకు తెలిపారు.

పైడివాడ నందీశ్వరుని ఆలయానికి రోడ్డు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని పైడివాడ స్వయంభూ నందీశ్వరుని ఆలయానికి విద్యుత్ సౌకర్యము, సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని మాజీ సర్పంచ్ దాసరి వెంకటరమణ కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పైడివాడ గ్రామంలో వేంచేసి ఉన్న అతి ప్రాచీన నందీశ్వర స్వామి ఆలయానికి ఎటువంటి రహదారి, విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు, భక్తులు ఇబ్బంది పడుతున్నారన్నారు. అలాగే ఆలయానికి విద్యుత్ సౌకర్యం సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు కల్పించాలని కోరారు. అతి ప్రాచీనమైన స్వయంభు నందీశ్వరస్వామి ఆలయం 2024 ఏప్రిల్ నెలలో తాత్కాలిక నిర్మాణం గ్రామస్తుల సహకారంతో చేపట్టి భక్తులకు, గ్రామస్తులకు నందీశ్వర స్వామి ఆలయ దర్శనానికి తాత్కాలిక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ ఆలయానికి విద్యుత్తు సౌకర్యం,మరియు రోడ్డు నిర్మాణం సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దాసరి అక్కునాయుడు, సంతోష్,తాతబాబు, కర్రి ప్రసాద్, గవర హరికుమార్, రాపర్తి సన్యాసిరావు, బాబురావు, నక్క కనకరాజు, నునగొప్పల అమ్మతల్లి, అల్లుమల్ల రమేష్, బొబ్బరి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మలాడలో వైసీపీ కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-మునగపాక: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా మండలంలో ఉమ్మలాడ గ్రామంలో వైసీపీ నాయకుల కోటి సంతకాల కార్యక్రమం ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్,యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు జరుగుతున్న కోటి సంతకాల సేకరణ అది కేవలం ఒక సంతకం కాదు,కోటి గుండెల నిరసన అని పేర్కొన్నారు.కావున ప్రతి ఒక్కరు మీ సంతకం రూపంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని ప్రైవేటీకరణ అడ్డుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు,మండల యువజన విభాగం అధ్యక్షులు బొడ్డేడ లిల్లీ, బొద్దపు శ్రీరామ్ మూర్తి, మొల్లేటి వినోద్, పల్లె నాయుడు, మొల్లేటి శంకర్ పాల్గొన్నారు.

చెర్లోపాలెంలో కోటి సంతకాల కార్యక్రమం

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గణేష్

విశాలాంధ్ర-నాతవరం: సోమవారం నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ శిరీష ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పాల్గొన్నారు. గణేష్ మాట్లాడుతూ నర్సీపట్నం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ మరియు 630 పడకల హాస్పటల్ ప్రైవేటీకరణ ద్వారా పేదలకు ఉచిత వైద్య విద్య దూరం అవుతుందని, గత ప్రభుత్వంలో పేదల వైద్య విద్యా కొరకు ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు నిర్మించి అందరికీ అందుబాటులో వైద్యం అంటూ ముందుకు వెళ్లిందని, తక్షణమే పిపిపి విధానం రద్దు చేయాలని, దానికి అనుగుణంగా కోటి సంతకాల సేకరణ చేసి అనంతరం రాష్ట్ర గవర్నర్ వద్దకు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

కొట్లాట కేసులో నాలుగురు ముద్దాయిలకు రిమాండ్.

విశాలాంధ్ర-ఎలమంచిలి: ఎలమంచిలి భూలోక మాంబ పంచరాత్రుల మహోత్సవాలు పండగలో జరిగిన కొట్లాట ఇరువురి మధ్య కొట్లాట జరిగినది, ఓ వ్యక్తి గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు, ఈ కేసులో నలుగురు ముద్దాయిలు అయినటువంటి 1. వెదుళ్ళ మోహన్ 2. కసింకోట గురువులు 3. గున్నాబత్తుల విగ్నేష్ 4. కొత్తూరు రవితేజ అనువార్లను సోమవారం అరెస్టు చేసి పోలీసు వారు కోర్టుకు తరలించగా కోర్ట్ జడ్జ్ ఇచ్చిన ఆదేశాల మేరకు ముద్దాయిలను రిమాండ్కు పంపడమైనదని. యలమంచిలి టౌన్ పోలీసు ఇన్స్పెక్టర్ ధనుంజయ నాయుడు తెలియజేసారు.

సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు

ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర-అనకాపల్లి: సైబర్ మోసాలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాల రూపంలో సహకరిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సోమవారం విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల వ్యాపార పెట్టుబడి పేరుతో భారీ మొత్తంలో మోసం జరిగిన ఘటనలో, పోలీసులు సాంకేతిక ఆధారాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి కీలక వివరాలను వెలికితీశారు. బాధితుడు 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి, ఎన్సీఆర్పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేయడంతో, ఆ మొత్తము అనేక బ్యాంకు ఖాతాల ద్వారా సైబర్ నేరగాళ్లకు చేరినట్లు విచారణలో తేలింది. ఆ తర్వాత ఆ డబ్బు క్రిప్టో కరెన్సీ రూపంలో మారి విదేశీ నేరగాళ్లకు చేరినట్లు గుర్తించబడిందని తెలిపారు. "తమ బ్యాంకు ఖాతాలను ఇతరుల లావాదేవీల కోసం ఉపయోగించేందుకు ఇవ్వడం, అవగాహన లేకపోయినా, నేరానికి సహకరించినట్లే పరిగణించబడు తుంది. ఇలాంటి చర్యలు కఠిన చట్టపరమైన పరిణామాలకు దారితీస్తాయి అని అన్నారు. అలాగే, బ్యాంకు ఖాతాదారులు అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రజల సహకారం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అప్రమత్తతతో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కి కాల్ చేయండి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతిభ కనబరిచిన నక్కపల్లి జూనియర్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-నక్కపల్లి : మంగళవారం అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో జరిగిన జిల్లా యువజన దినోత్సవం కార్యక్రమంలో నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెయింటింగ్ లో పి మాధవి మొదటి స్థానం వ్యాసరచన పోటీలలో పి జ్యోతి ప్రకాష్ ద్వితీయ స్థానం ఉపన్యాసంలో కే మహాలక్ష్మి ద్వితీయ స్థానం సాధించారు. గెలుపొందని విద్యార్థులకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా బహుమతులు అందజేసినట్లు నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను లెక్చరర్లు భీమ్ సేన్ జి బండయ్య అభినందించారు.

రాష్ట్ర స్థాయి అండర్ -14 సాఫ్ట్ బాల్ పోటిలకు ఎంపికైన జోగంపేట హైస్కూలు విద్యార్థులు

విశాలాంధ్ర-గొలుగొండ : గొలుగొండ మండలం జోగంపేట జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.లీల విష్ణు వర్ధన్, ఎం. నూకరత్నం, ఆర్. సాత్విక రాష్ట్ర స్థాయి అండర్-14 సాఫ్ట్ బాల్ పోటీలకు ఇటీవల మాకవరపాలెంలో జరిగిన జిల్లా స్థాయి పోటిల్లో పాల్గొని ఎంపిక య్యారు. ఈ సందర్భంగా సోమవారం ప్రధానోపాధ్యాయులు వి.నాగభూషణం విద్యార్థులను అభినందించారు. అయన మాట్లాడు తూ రాష్ట్ర స్థాయి పోటిల్లో కూడా విద్యార్థులు సత్తా చాటి, జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి సుబ్బారావు, రామరాజు, ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు బి. లోవరాజు, ఈశ్వరరావు, క్రాంతికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

మునగపాక సచివాలయం వద్ద ఎరువులకై బారులుతీరిన రైతులు

తెల్లవారుజాము నుండి పడిగాపులు

విశాలాంధ్ర -మునగపాక: ఇటీవల కాలంలో వర్షాలు పడి పంట పొలాలకు ఎరువులు వేయాలని ఎదురుచూస్తున్న రైతులకు,చాలా రోజుల నుండి ఎరువులు అందుబాటులోకి రాలేదు.ఎట్టాకేలకు మునగపాక రైతు భరోసా కేంద్రానికి పది టన్నులు యూరియా వచ్చాయి.సోమవారం ఎరువులు పంపిణీ కార్యక్రమం చేపట్టగా ఎరువులు కోసం ఎదురుచూస్తున్న రైతాంగం పెద్ద ఎత్తున తరలివచ్చి ఒకరినొకరుతోసుకుంటూ,అరుపులు కేకలతో సచివాలయ ప్రాంతమంతా దద్దరిల్లింది.ఈ విషయం తెలిసిన రైతు సంఘం అధ్యక్షులు ఆడారి వెంకట మహేష్ గ్రామ పెద్దల సహకారంతో రైతులందరినీ సచివాలయం నుండి బయటకు పంపి క్యూ లైన్ లో పెట్టి పంపిణీ చేశారు.మునగపాక పరిధిలోగల గ్రామాల రైతులు కొంతమందికి ఎరువులు లభించకపోవడంతో ఆగ్రహ వ్యాసాలు వ్యక్తం చేశారు.పంటలకు సరిపడా ఎరువులను వ్యవసాయ అధికారులు రప్పించకపోవడంపై అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. రైతులు కష్టాలను బాధలను వ్యవసాయ అధికారులు పట్టించుకోవటం లేదని రైతుల ఆరోపిస్తున్నారు.ఎరువుల కోసం మహిళలు కూడా పెద్ద ఎత్తున రావడంతో చాలా ఇబ్బందులు పడ్డారు.

వుసరావన కాలనీలో మౌలిక సదుపాయాలు : కలెక్టర్

విశాలాంధ్ర -నక్కపల్లి: ఆర్ &ఆర్ పునరావాస కాలనీలో లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం మండలంలో బోదుగల్లం గ్రామంలో ఆర్ & ఆర్ పునరావాసం క్రింద నిర్మాణం జరుగుతున్న మూలపర్ర, పాటిమీద గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలలో ఇళ్ల నిర్మాణం చేయటకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపశమనం, పునరావాస కోలనీలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు వేగంగా పూర్తిగా చేయాలని, లబ్ధిదారులకు తమ ఇళ్ల నిర్మాణాన్ని నిర్ణయించిన నిర్ణీత సమయంలో ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని ఎపిఐఐసి రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో వివిరమణ, తహశీల్దార్ నరసింహామూర్తి, ఎపిఐఐసి డిప్యూటీ జెడ్ ఎం కిషోర్ స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భోగలింగేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అచ్యుతాపురం: మండలం లో పెదపాడు గ్రామంలో కార్తీక మాసం 3వ సోమవారం శ్రీశ్రీశ్రీ భోగలింగేశ్వ స్వామి వారిని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ దర్శించుకున్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రత్యేక పూజలు, పాలభిషేకాలు నిర్వహించారు. అంతకుముందు స్థానిక ఉత్సవ కమిటీ వారు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, మాజీ జడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

స్వామి వివేకానంద సందేశాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి : కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి: నేటి యువత స్వామి వివేకానంద సందేశాన్ని ఆదర్శంగా తీసుకొని యోగ, ధ్యానం వంటివి ప్రతిరోజు వారి రోజు వారి దినచర్యలో బాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. సోమవారం అనకాపల్లి పట్టణం కొత్తూరు స్థానిక ఎ ఏం ఎ ఎల్ డిగ్రీ కళాశాల లో జిల్లా యువజన సర్వీసుల శాఖ (సెట్విజ్) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కలెక్టర్ విజయ కృష్ణన్ హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటమునకు పూలమాల వేసి జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో జానపద నృత్యం, గీతాలు, కథ రచన, పెయింటింగ్, కవిత్వం, ఆవిష్కరణ, డిక్లమేషన్ పోటీలలో విజేతలు గా నిలిచిన వివిధ కళాశాలలకు చెందిన సుమారు 350 మంది యువతీ యువకులకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ మెమెంటో లు, ప్రశంస పత్రాలు కలెక్టర్ చేతులు మీదుగా ప్రధానం చేశారు . ఈ కార్యక్రమం లో జిల్లా జిల్లా యువజన సర్విసు ల శాఖ జిల్లా ముఖ్య కార్యనిర్వాక అధికారి కె కవిత, జిల్లా విద్యా శాఖ అధికారి జి అప్పారావు నాయుడు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి వినోద్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ మరియు కరెస్పాండంట్ డాక్టర్ జయ బాబు, వెంకట రామారావు, పెద్దఎత్తున విధార్ధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట బ్రిడ్జి వద్ద కలకలం రేపుతున్న కోళ్ల కళేబరాలు

విశాలాంధ్ర -రోలుగుంట: రోలుగుంట సమీపంలోని బ్రిడ్జి కాలువలో భారీగా మృత కోళ్లు, చెత్తమూటలు తేలుతూ కనిపించడం తీవ్ర కలకలం రేపింది. కాలువలో ఈవిధంగా మృత కళేబరాలు, గోను బస్తాలతో మూటలు, చెత్త పోస్తుండడంతో నీరు తీవ్రంగా కలుషితమవుతున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలువలోని నీరు నేరుగా క్రిందికి చేరి పరిసర ప్రాంత గ్రామాలకు సాగునీటిగా వాడుతుంది. కలుషిత నీటిని సాగులో ఉపయోగించడం వల్ల పంటలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా చేపలు, ఇతర నీటి జీవాలు కూడా మరణించే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ఈ నీటిని ఆధారంగా బతికే కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. చోడవరం - నర్సీపట్నం ప్రధాన రహదారిపై ఉన్న ఈ బ్రిడ్జి మార్గం రోజూ వందలాది మంది ప్రయాణికులు వెళ్లే దారి. కాలువ నుంచి వస్తున్న దుర్వాసన కారణంగా వాహనదారులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. రోజురోజుకూ పరిస్థితి మరింత దిగాజారుతోందని, కాలుష్యం అతి ప్రమాదకర స్థాయికి చేరుకుందంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో సంబంధిత శాఖలు వెంటనే చర్యలు తీసుకుని కాలువను శుభ్రపరచాలని, చెత్త వదిలేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పర్యావరణ రక్షణ చర్యలు తీసుకోవాలని మరికొందరు సూచిస్తున్నారు. మరిన్ని సమస్యలు తలెత్తకముందే అధికారులు స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

స్వామి వివేకానంద సందేశాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి: నేటి యువత స్వామి వివేకానంద సందేశాన్ని ఆదర్శంగా తీసుకొని యోగ, ధ్యానం వంటివి ప్రతిరోజు వారి రోజు వారి దినచర్యలో బాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. సోమవారం కొత్తూరు ఎ ఏం ఎ ఎల్ డిగ్రీ కళాశాల లో జిల్లా యువజన సర్వీసుల శాఖ (సెట్విజ్) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటమునకు పూలమాల వేసి జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో జానపద నృత్యం, గీతాలు, కథ రచన, పెయింటింగ్, కవిత్వం, ఆవిష్కరణ, డిక్లమేషన్ పోటీలలో విజేతలు గా నిలిచిన వివిధ కళాశాలలకు చెందిన సుమారు 350 మంది యువతీ యువకులకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ మెమెంటో లు, ప్రశంస పత్రాలు కలెక్టర్ చేతులు మీదుగా ప్రధానం చేశారు . ఈ కార్యక్రమం లో జిల్లా జిల్లా యువజన సర్విసు ల శాఖ జిల్లా ముఖ్య కార్యనిర్వాక అధికారి కె. కవిత, జిల్లా విద్యా శాఖ అధికారి జి. అప్పారావు నాయుడు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి వినోద్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ , కరెస్పాండంట్ డాక్టర్ జయ బాబు, వెంకట రామారావు, పెద్దఎత్తున విధార్ధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన రైడ్ అండ్ రైజ్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో రేబాక గ్రామంలో గల రైడ్ అండ్ రైజ్ హైస్కూల్ విద్యార్థులు స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్ షిప్ -2025 ఆర్గనైజేషన్ కేవ్ మార్టల్ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరచి, వారి చత్తాని చాటి గోల్డ్ మెడల్స్ పన్నెండు, సిల్వ మెడల్స్ తొమ్మిది, బ్రౌంజ్ మెడల్స్ ఆరు మూడు కరాటేలో కాతా, కుమిటే, టీంఖాతా అనే మూడు విభాగాల్లో విజయం సాధించి, ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ ట్రోపిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భ%శీ%గా స్కూల్ కరెస్పాండంట్ మరియు ప్రిన్సిపాల్ పిల్లలకు కరాటేలో శిక్షణ ఇచ్చి ఇన్ని పతకాలు గెలవడానికి ప్రధాన కారకులు అయిన పి.శివకుమార్ మాస్టారును ప్రశంసించారు. పిల్లలు భవిష్యత్తులో మరెన్నో మెడల్స్,బహుమతులను సాధించి ఉన్నతమైన స్థానంలో ఉండాలని కొనియాడారు.కరాటే లో అద్భుతమైన ప్రదర్శన కనబరచి నందుకు పిల్లల తల్లితండ్రులు కూడా చాలా ఆనందాన్ని వ్యక్తపరచారు. అలాగే మారుమూల గ్రామంలో మన స్కూల్ తరుపున విద్యతో పాటు అన్ని రంగాల్లో శిక్షణ ఇప్పిస్తూ పిల్లల ప్రతిభను వెతికి తీస్తున్న రైడ్ అండ్ రైజ్ మేనేజ్ మెంట్ వారిని గ్రామస్తులు, తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కాపు వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మామిడి శివ అప్పారావు

విశాలాంధ్ర-అచ్యుతాపురం : మండలంలో చీమలాపల్లి గ్రామానికి చెందిన మామిడి శివ అప్పారావు కాపు వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులయ్యారు . శివ అప్పారావు 2013 నుండి 2018 వరకు చీమలాపల్లి గ్రామ సర్పంచ్ గా పనిచేశారు , 2019 నుండి నేటి వరకు క్లస్టర్ ఇన్చార్జిగా పనిచేస్తున్నారు . మామిడి శివ అప్పారావు కాపు వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులు కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు .

వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై వైసిపి నిరసన ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పాయకరావుపేట: వైద్య కళాశాలను ప్రైవేటీకరణ నిరసిస్తూ ఈనెల 12వ తేదీన పాయకరావుపేటలో నియోజకవర్గ స్థాయిలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ కంబాల జోగులు, రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు తెలిపారు. నిరసన ర్యాలీకి సంబంధించి గోడపత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు, ధనిశెట్టి బాబూరావు, జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయి బాబా, జగతా శ్రీను, పట్టణ అధ్యక్షులు దనిశెట్టి సత్య మహేష్, ఇసరపు తాతారావు, మధు వర్మ, పన్నీరు పాపారావు, శంకర్, శివరాం, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవనాల సమస్యలను పరిశీలించిన ఎంఈఓ

విశాలాంధ్ర-రోలుగుంట: విశాలాంధ్ర పత్రికలో సోమవారం ప్రచురితమైన "శిథిలావస్థలో ఉంటే... బడికి ఎలా పంపేది" కథనంపై అధికారులు స్పందించారు. కథనంలో ప్రస్తావించిన దిబ్బలపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పరిస్థితిపై మంగళవారం ఎంఈఓలు నేరుగా పాఠశాలను సందర్శించి భవనం స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 పి.జగ్గారావు మాట్లాడుతూ "దిబ్బలపాలెం ఎంపీ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందనేది నిజం. ఈ సమస్యను ఇప్పటికే రెండుసార్లు జిల్లా విద్యాశాఖాధికారులకు విన్నవించాం. ఫీల్డ్ ఇంజనీర్ సత్యనారాయణ దిబ్బలపాలెం, పెదపేట, గంగవరం, రొంగలపాలెం, కె.అడ్డసారం, కె.నాయుడుపాలెం, వైబీపీట్నం పాఠశాల భవనాలపై నివేదికలు, ఫోటోలు సిద్ధం చేసి డీఈఓ, ఏపీసీ కార్యాలయాలకు పంపారు. ప్రస్తుతం కె.అడ్డసారం, వెలంకాయలపాలెం పాఠశాల భవనాల నిర్మాణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి" అని తెలిపారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అవసరమైన పునర్నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర-యస్.రాయవరం: కార్తిక సోమవారం కావడంతో శివాల యాలు భక్తులతో కిటకిట్లాడాయి. మండలంలోని ఎస్. రాయవరం, పెద ఉప్పలం సర్వసిద్ధి ,పెదగుమ్ములూరు తదితర గ్రామాల్లో తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయాలకు వచ్చి శివుడిని దర్శించుకున్నారు .వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

క్షేత్ర స్థాయి పర్యటన చేసి అర్జీలను పరిష్కరించాలి

సమర్పించిన అర్జీల సమాచారానికై 1100 కాల్ చేయాలి

పి జిఆర్.ఎస్.కు 239 అర్జీలు : జేసీ మెడిద జాహ్నవి

విశాలాంధ్ర అనకాపల్లి కలెక్టరేట్ : ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ణిత సమయంలో అర్జీలను పరిష్కరించాల జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జజాయింట్ కలెక్టర్, పి జి ఆర్ ఎస్ ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్ సుబ్బలక్ష్మి, జిల్లా గృహనిర్మాణం పథక సంచాలకులు శ్రీనివాస్ లు అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పరిష్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, పి జి ఆర్ ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు 1100 కాల్ చేసి తెలుసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్. లో 239 అర్జీలు స్వీకరించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి

కొప్పాక బండిమాంబ అమ్మవారి మహోత్సవంలో ఎమెల్యే సుందరపు విజయ్ కుమార్

విశాలాంధ్ర-యలమంచిలి: అనకాపల్లి జిల్లా ఎలవంచిలి నియోజకవర్గంలో ఎలమంచిలి రూరల్. ఏటికొప్పాక గ్రామంలో. బండిమాంబ అమ్మవారి ఆలయంలో ఎలమంచిలిఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దర్శించుకున్నారు. స్థానిక ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చే ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

పైడివాడ నందీశ్వరుడు శివాలయం లో 3వ సోమవారం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని పైడివాడ గ్రామం లో నందీశ్వరుడు శివాలయంలో కార్తీకమాస మూడవ సోమవారం సందర్భంగా మాజీ సర్పంచ్ దాసరి వెంకటరమణ ఆధ్వర్యంలో ఉదయం నుండి స్వయంభూ నందీశ్వరుని శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దాసరి వెంకటరమణ దంపతులు నంజేశ్వరునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.అలాగే మండలంలోని బంగారమ్మ పాలెం గ్రామంలో సోమలింగేశ్వర స్వామి ఆలయంలోను, ఇరువాడ లో భీమలింగేశ్వర స్వామి ఆలయంలోను, వంగలి శ్రీ స్వామలింగేశ్వర స్వామి ఆలయంలోను, పలు గ్రామాల్లో శివాలయాల్లో శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి తాతబాబు, దాసరి అక్కునాయుడు, దాసరి సంతోష్, కర్రి ప్రసాద్, గవర హరికుమార్, రాపర్తి సన్యాసిరావు, బాబురావు, నక్క కనకరాజు, నునగొప్పల అమ్మ తల్లి, అల్లుమల్ల రమేష్, బొబ్బరి అప్పల రాజు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని మొగలిపురం గ్రామంలో సోమవారం ఆదిత్య డిగ్రీ కాలేజ్ అండ్ పీజీ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సౌజన్యంతో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ గండి అరుణ ముఖ్య అతిథిగా పాల్గొని మండల పరిషత్ పాఠశాల, రామాలయం ఆవరణలో 50 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తమరాన బంగారునాయుడు, తమరాన సత్యనారాయణ,మేడపాటి రాము, అంగటి నానాజీ,గండి నరేష్, రాయవరపు శ్రీను, రామచంద్ర,గండి కిషోర్,గండి కుమార్ రామ్మోహన్ లక్ష్మణ శ్యామ్,గ్రామపంచాయతీ సెక్రెటరీ రజిని, సచివాలయ సిబ్బంది,ఎన్డీఏ కూటమి నాయకులు, వీర మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.

రైఫిల్ షూటింగ్ లో బంగారు పతకం సాధించిన నల్లమిల్లి సుందర రామారెడ్డి

విశాలాంధ్ర-చోడవరం : నవంబర్ 10, ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైఫిల్ షూటింగ్ పోటీల్లో చోడవరం కు చెందిన నల్లమిల్లి సుందర రామారెడ్డి మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకాన్ని సాధించినట్లు కుటుంబ సభ్యులు సోమవారం మీడియాకు తెలియజేశారు. ఈనెల 8న ఒంగోలులో నిర్వహించిన రాష్ట్రస్థాయి రైఫిల్ షూటింగ్ పోటీల్లో విశాఖలో ఇంటర్మీడియట్ చదువుతున్న నల్లమిల్లి సుందర రామారెడ్డి తన ప్రతిభను చాటుకున్నాడు. ఎనిమిదవ తరగతి నుండి రాష్ట్రస్థాయిలో మరియు జాతీయస్థాయిలో విజయాలను సాధించిన వ్యక్తిగా, ఈ కాంపిటీషన్లో కూడా మొదటి స్థానంలో నిలిచి " గోల్డ్ మెడల్" ను కైవసం చేసుకున్నాడు. చోడవరం కు చెందిన తల్లిదండ్రులు నల్లమిల్లి గనిరెడ్డి, శ్రీలక్ష్మి ల తో బాటు పలువురు ప్రముఖులు ప్రశంసించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

చోడవరం శివాలయాన్ని సందర్శించిన ఎండోమెంట్స్ ఏ.సి.

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం స్వయంభు శివాలయాన్ని ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. దేవాలయంలో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ చైర్మన్ గూనూరు సురేష్, దేవాలయ కమిటీ సభ్యులు ఏసీ కు ఘనస్వాగతం తెలిపారు. స్వయంభు గౌరీశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆలయ విశిష్టతను గూర్చి ఏసీ కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎండోమెంట్స్ ఏ.సి మాట్లాడుతూ ఇటీవల కాలంలో కార్తీక మాసం పర్వదినాలు వరుసగా వస్తుండడంతో దేవాలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. దేవాలయాలు పరిరక్షణకు, భక్తుల సౌకర్యం కోసం ఆయా కమిటీలు, ఈవోలు తగిన జాగ్రత్తలు..., పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తుల రద్దీతో దేవాలయాలు కిటకిటలాడుతున్నాయ నిభక్తుల రక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులు దేవాలయ కమిటీ వారికి తెలిపారు. అనంతరం సబ్బవరం మండలం లింగాల తిరుగుడు, మాడుగుల స్వయంభు శివాలయాలను సందర్శిస్తామని తెలియజేశారు. ఏసీ తో పాటు స్థానిక ఎండోమెంట్స్ ఈవో ఎస్. వి.వి. సత్యనారాయణ మూర్తి దేవాదాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాసం 3వ సోమవారం వేడుకలలో పాల్గొన్న గండి రవికుమార్.

విశాలాంధ్ర-సబ్బవరం :మండలంలోని తవ్వవనిపాలెం గ్రామంలో శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో కార్తీక్ మాసం మూడో సోమవారం సందర్భంగా పంచామృతలతో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి రవికుమార్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారభించారు. అలాగే మొగలిపురం గ్రామం లో ఈశ్వర ఘాట్ నందు ఈశ్వర ఘాట్ సేవా సంఘము ఆధ్వర్యంలో కార్తీకమాసం మూడవ సోమవారం శుభసందర్భంగా మాలధారణ చేసిన సుమారు 300 మంది స్వాములకు గండి రవికుమార్ , తులసి భవాని చేతులమీదుగా ప్రారభించారు. అలాగే సాయంత్రం మొగలిపురం గ్రామం ఈశ్వర ఘాట్ శివాలయంనందు దీపారాధన కార్యక్రమాన్ని గండి రవికుమార్ , తులసి భవాని చేతులమీదుగా ప్రారభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోటాన రాము , ఎంపీటీసీ బోకం బాలు , మండలం వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షులు బోకం శ్రావణ్ , వైయస్ఆర్ కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు యడ్ల నాయుడు ,బోకం కాసుబాబు , ఉప సర్పంచ్ సిరపరపు వాసు , గురుస్వామి జాగరపు గోపి, బైలపూడి బంగారయ్య , బత్తిన వెంకట్ , పైల రామునాయుడు , గండి ముత్యాలనాయుడు , గండి నాయుడు ,అయ్యప్పస్వాములు , భక్తులు పాల్గొన్నారు.

మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం

విశాలాంధ్ర-నాతవరం : నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో సోమవారం నాడు మన డబ్బులు మన లెక్కలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ రాజాన సూర్యచంద్ర హాజరైనారు. ముందుగా గ్రామంలో మహిళల చేత ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన లక్ష్యం అని అన్నారు. మహిళల అభివృద్ధికి నిరంతరం కూటమి ప్రభుత్వం తోడ్పాటునిస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం మన డబ్బులు మన లెక్కలు అనే ప్రత్యేక యాపను తీసుకువచ్చిందని అన్నారు. అక్రమ రుణాలు కు స్వస్తి పలికేందుకు ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం సూర్యగర్ డి . జి.లక్ష్మి, స్వయం సహాయక సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం

విశాలాంధ్ర-నాతవరం: నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో సోమవారం నాడు మన డబ్బులు మన లెక్కలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ రాజాన సూర్యచంద్ర హాజరైనారు. ముందుగా గ్రామంలో మహిళల చేత ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన లక్ష్యం అని అన్నారు. మహిళల అభివృద్ధికి నిరంతరం కూటమి ప్రభుత్వం తోడ్పాటునిస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం మన డబ్బులు మన లెక్కలు అనే ప్రత్యేక యాపను తీసుకువచ్చిందని అన్నారు. అక్రమ రుణాలు కు స్వస్తి పలికేందుకు ఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం సూర్యగర్ డి . జి.లక్ష్మి, స్వయం సహాయక సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

వైభవంగా నాగులాపల్లి శూలాల మహోకోత్సవం

- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు,మళ్ల సురేంద్ర

విశాలాంధ్ర -మునగపాక: ఉత్తరాంధ్ర లో ప్రసిద్ధిగాంచిన మునగపాక మండలం నాగులాపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సాంభమూర్తి శూలాల మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి పార్వతీపరమేశ్వరులను దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించారు.అలాగే యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయకుమార్,రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్రలు ఆలయానికి విచ్చేసి పార్వతీపరమేశ్వరులను దర్శించుకొని ప్రత్యేకపూజలు, అభిషేకములు నిర్వహించారు.ఉత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయకుమార్,మళ్ల సురేంద్రలకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వారిని శాలువాలతో సత్కరించి చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జనపరెడ్డి నర్సింగరావు, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు,యల్లపు వెంకట భాస్కరరావు,జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురామ్,బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మళ్ల కాళేశ్వరరావు,పెతకంశెట్టి రాజునాయుడు,దాడి ముసిలి నాయుడు పొలమరశెట్టి మురళి,పొలమరశెట్టి నాగు,గోసాల గోవింద్, పొలమరశెట్టి మురళీ నూకాలయ్య, దొడ్డి వీర వెంకట్రావు,కుర్రు సరోజిని,మొల్లేటి ఆదినారాయణ,మొల్లేటి ఆనంద్,మొల్లేటి నారాయణరావు,ఆడారి గణేష్,కొణతాల రమేష్,రాపేటి శ్రీను, పెంటకోట శివ,ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా పెదిరెడ్డి చిట్టిబాబు నియామకం



విశాలాంధ్ర-పాయకరావుపేట : రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా పాయకరావుపేట కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుండి చిట్టిబాబుకు విశ్వసనీయ సమాచారం అందింది. 2006వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయ అరంగేట్రం చేసిన చిట్టిబాబు, అదే సంవత్సరంలో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో పాయకరావుపేట మేజర్ పంచాయతీ సర్పంచిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం ఉమ్మడి విశాఖ జిల్లా మేజర్ పంచాయతీల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. అలాగే 2013వ సంవత్సరం నుండి 2025 వ సంవత్సరం వరకు 6 పర్యాయాలు తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట మండల అధ్యక్షులుగా ఏకధాటిగా పనిచేశారు. చిట్టిబాబు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వంగలపూడి అనిత 2 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అలాగే నియోజకవర్గ సమన్వయ కమిటీలో సభ్యుడిగా పని చేశారు. చిట్టిబాబుకు పదవి రావడం పట్ల నియోజకవర్గంలోని పలువురు కూటమి పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తనకు పదవి కల్పించినందుకు పాయకరావుపేట ఎమ్మెల్యే, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు పెదిరెడ్డి చిట్టిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులకు యూరియా పంపిణీ..!

విశాలాంధ్ర-యలమంచిలి : యలమంచిలి మండలం రైతు భరోసా కేంద్రాల వద్ద యలమంచిలి, సోమలింగ పాలెం, సైకిళ్ల పాలెం, పోతిరెడ్డి పాలెం, పులపర్తి, వంటి రైతు భరోసా కోపరేటివ్ బ్యాంకు వంటి కేంద్రాల్లో సందర్శించి రైతులకు యూరియా అంద జేశారు. రైతులను ఉద్దేశించి వ్యవసాయ శాఖ ఏవో మోహన్ రావు ఈ విధంగా తెలియజేశారు, రైతులకు 55 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఎవరూ ఆందోళన చెందవద్దని అందరికీ యూరియా అందేలా చూస్తామని వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు తెలిపారు, ప్రతి ఒక్క రైతు తన ఆధార్ కార్డు ఆధార్ లింకు కలిగిన ఫోను పాస్బుక్ జిరాక్స్ తప్పనిసరిగా తమ వెంట తెచ్చుకొని నమోదు చేయించుకుని యూరియా పొందవలసిందిగా ఒక్కో ఎకరానికి ఒక యూరియా బ్యాగు, ఇస్తామని ఒక బ్యాగు కరీదు 270 రూపాయలుఅని దీనికి నగదు చెల్లించి తీసుకోవాలని కోరారు, అలాగే 55 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నది చాలామంది రైతులు ఇది తెలియక ఆందోళనకు గురి అవుతున్నారని, ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని తెలిపారు, యూరియా అందుబాటులో ఉంది అని అయినప్పటికీ వరి పంట ప్రధాన పంట కావున మొదట గా వరి కి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రస్తుత పరిస్థితుల్లో మిగతా అంతర్ పంటకి వాడకూడదని రైతులు అందరూ ఈ విషయం తెలుసుకుని సహకరించాలని కోరారు, అందరికీ యూరియా అందేలా చూస్తామని వ్యవసాయ శాఖ ఏవో మోహనరావు తెలిపారు.

వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హోమం , కుంకుమార్చన

విశాలాంధ్ర -యస్ .రాయవరం : మండల కేంద్రం ఎస్ రాయవరంలో వైభవ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా రెండవ రోజు సోమవారం ఉదయం యాగశాల అర్చన హోమములు, ఐశ్వర్య లక్ష్మి హోమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు చక్రవర్తి ఆధ్వర్యంలో పురోహితులు నిర్వహిస్తున్న కళ్యాణోత్సవంలో భాగంగా కుంకుమార్చన నిర్వహించడంతో మహిళా భక్తులు వచ్చి కుంకుమ పూజలు చేశారు. స్వామివారి విశేషాలు కుంకుమార్చన విధానం వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బొలిశెట్టి గోవిందరావు శారద కుమారి దంపతులు, గ్రామ పెద్దలు కొణతాల శ్రీనివాసరావు, సోమిరెడ్డి రాజు ఆలయం నిర్వాహకులు కుర్రా కాశీరావు ,పులి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

బుర్రేశ్వర స్వామి ఆలయం అర్చకుడు కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-యస్ .రాయవరం : మండల కేంద్రం ఎస్. రాయవరం గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ ఉమా సహిత బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ బుర్రేశ్వర స్వామి ఆలయం ప్రధాన అర్చకులు బుర్రేశ్వర శర్మ మహేష్ పంతులు కుటుంబానికి గ్రామస్తులు ఆర్థిక సహాయాన్ని చేశారు .ఇటీవల ఆలయ ప్రధాన అర్చకుడు మరణించడంతో ఆ కుటుంబానికి భరోసాగా ఉండాలని గ్రామస్తులు సహకారం అందించడానికి ముందుకు వచ్చారు .దీంతో వాట్సాప్ ద్వారా సమాచారం వెళ్లడంతో సుమారు 3 లక్షల 54,వేల 100 రూపాయలను వారి కుమారుడు వినయ్ కు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వైస్. ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, కొణతాల శ్రీనివాసరావు ,సోమిరెడ్డి రాజు, బత్తుల వాసు ,పులి సత్తిబాబు ,శ్రీను మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

పైడితల్లి అమ్మవారి దేవాలయం వద్ద బాలాలయం ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం శ్రీపైడితల్లిఅమ్మవారి ఆలయం (చదురుగుడి) అభివృద్ధిపనులు శరవేగంగాజ రుగుతున్నాయి.ఈనేపథ్యంల ఆలయంప్రక్కన నూతనంగా నిర్మించిన బాలాలయంలో సోమవారం ఉదయం 11-53నిమిషాలకు మంగళవాద్యాలనడుమ వైదికపండితులచే కళాప్రకర్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలోభాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయంలో ఆలయవేదపండితులు హోమం నిర్వహించారు. ఈకార్యక్రమాలకు విచ్చేసినపూసపాటి వంశీయులు,స్థానిక ఎంఎల్ఏ.పూసపాటి అదితివిజయలక్ష్మి విచ్చేసారు. దేవస్థానం ఆమెకు పూర్ణకుంభస్వాగతం పలికారు. పైడితల్లిఅమ్మవారిని దర్శించుకుని హోమందర్శించి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం దేవస్థానం సహాయకమీషనరు , కార్యనిర్వాహణాధికారిణి కే.శిరిష ,ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకట్రావుశిరసుపై ఘటాలను ఉంచుకుని బాలాలయంలో ఉంచారు.తదుపరి వెండిసింహాసనంపై నిలిపిన శ్రీపైడితల్లిఅమ్మవారి విగ్రహానికి వేదపండితులు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అమ్మవారిదర్శన భాగ్యం కల్పించారు. ఆలయధర్మకర్తమండలి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు. చదురుగుడి నిర్మాణం పూర్తిఅయ్యేవరకు బాలాలయంలో భక్తులు అమ్మవారిని దర్శిం చుకోవాలని ,వనంగుడిలో చండీ హోమాది కార్యక్రమాలు యథా విధిగా జరుగు తాయని దేవసస్థానం తెలిపింది.